క్లుప్తంగా

జీడితోటలకు ముందస్తు పూత



దేవరపల్లిలో ముందుగానే వచ్చిన పూతతో కళకళలాడుతున్న జీడిమామిడి చెట్టు

దేవరపల్లి: ముందస్తు పూతతో మెట్ట ప్రాంతంలో జీడిమామిడి తోటలు కళకళలాడుతున్నాయి. సాధారణంగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో జీడిమామిడి పూత వస్తుంది. మార్చి నుంచి జూన్ వరకూ పంట దిగుబడి వస్తుంది. అయితే ఈ ఏడాది నవంబరు నెలలోనే పూతలు రావడం, కాపులు కాయడంతో రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేకపోవడం, చలిగాలుల తీవ్రత అంతంత మాత్రంగా ఉంది. దానికితోడు ఉక్కపోత వాతావరణం ఏర్పడడంతో జీడిమామిడి, మామిడి పూతలు ముందుగా వస్తున్నట్లు రైతులు తెలిపారు.

ఉమ్మడి పశ్చిమ క్రికెట్ జట్టుకు నాగశైలజ

చాగల్లు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అండర్–17 బాలికల క్రికెట్ జట్టుకు చాగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.నాగశైలజ ఎంపికైనట్టు ఆ పాఠశాల హెచ్ఎం పి.వీర్రాజు గురువారం తెలిపారు. ఆమె త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. నాగ శైలజకు శిక్షణ ఇచ్చిన పీడీ విజయలక్ష్మి, పీఈటీ ముని ప్రేమ్ చంద్‌లను ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భగవాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

100 మంది కార్మికులకు వైద్య పరీక్షలు



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న నల్లజర్ల పీహెచ్‌సీ డాక్టర్లు గంగాధరరావు, సిరాజుద్దీన్

నల్లజర్ల: ఆవపాడు గ్రామంలోని శ్రీచక్ర పాల ఫ్యాక్టరీలోని కార్మికులకు నల్లజర్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఈ శిబిరంలో 100 మంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. వారందరికీ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు గంగాధరరావు, సిరాజుద్దీన్, సీహెచ్‌ఓ ప్రసాదరావు, శ్రీచక్ర సంస్థ డైరెక్టర్ కోనేరు వెంకటప్పయ్య, జీఎం వెంకట్రామిరెడ్డి, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో 200 మందిపై కేసుల నమోదు

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రులో అమల్లో ఉన్న 144 సెక్షన్‌ను ఉల్లంఘించి రోడ్డును అడ్డగించడమే గాకుండా రెండు గ్రూపులుగా ఏర్పడి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఇరు వర్గాలకు చెందిన చెరో 100 మందిపై కేసులు నమోదు చేసినట్టు ఉండ్రాజవరం ఎస్సై కె.రామారావు గురువారం తెలిపారు. ఎవరైనా చట్టానికి లోబడి ఉండాలని, చట్టాన్ని అధిగమిస్తే తగిన శిక్ష అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు, అంతకన్నా ఎక్కువ మంది గుమిగూడినా, రోడ్డుపైకి చేరినా కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలే తప్ప ఎవరికి వారు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని ఎస్ఐ పేర్కొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయాలి

తాళ్లపూడి: మండలంలో డిసెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో కె. వెంకటరమణ కోరారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని గురువారం ఆయన తెలిపారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. సచివలయాల స్థాయిలో 15 డిసెంబర్ నుంచి 20 వరకు, మండలస్థాయిలో 21 నుంచి జనవరి 4 వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5 నుండి 10 వరకూ, జిల్లా స్థాయిలో 12 నుంచి 21 జనవరి వరకు, రాష్ట్రస్థాయిలో జనవరి 22 నుంచి 26 వరకు పోటీలు జరుగుతాయని వివరించారు.

కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మె

దేవరపల్లి: అనారోగ్యంతో గతేడాది మృతి చెందిన ఆశా వర్కర్ శీలబోయిన రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల ఆశా వర్కర్ల సంఘం నాయకత్వంలో దేవరపల్లిలో చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గత 10 రోజులుగా ఆశా వర్కర్లు శిబిరం ఏర్పాటు చేసి సమ్మె చేస్తున్నారు. సమ్మెకు పలు ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఆశా వర్కర్ రమాదేవి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శిబిరాన్ని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి కేవీ రమణ, రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఈమణి గ్రీష్మకుమార్‌తో సహా పలువురు సంఘీభావం తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పలు ప్రాంతాల్లో సందడిగా వై ఏపీ నీడ్స్ జగన్



ముక్కామల-2 సచివాలయం వద్ద మాట్లాడుతున్న నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

పెరవలి: ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లుగా పాలన సాగిస్తున్నారని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. అందుకే మరోసారి ముఖ్యమంత్రిగా జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన న్నారు. పల్లెలు, పట్టణాలు అనే వ్యత్యాసం లేకుండా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సాహంగా సాగుతోంది. మండలంలోని ముక్కామల -2 సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన సమాచార బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాలను వివరిస్తూ వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి గ్రామంలో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ రామగుడుల సూర్యనారాయణ, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొట్టి రాంబాబు, పార్టీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు బీరా రాజు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రేలంగి ఏసు పాల్గొన్నారు.

నిడదవోలు: పట్టణంలోని వీక్లీ మార్కెట్ సచివాలయం వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి వివరాలతో కూడిన సమాచార బోర్డును, వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలసి ఆదినారాయణ ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు బుక్‌లెట్ అందించి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ షేక్ ఖాన్ బాషా, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగంటి కృపానందం, జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు ఆరుగొళ్ల వెంకటేశ్వర్లు, ఉసురుమర్తి జాన్‌బాబు, గోపిరెడ్డి శ్రీనివాస్, దాకే అనిల్‌కుమార్, కొత్తపల్లి సుప్రియ, ఎండీ షకీరాబేగం, గుర్రం శాంతిశ్రీ, పిట్టా పద్మావతి, ముంగండి మాణిక్యమాల తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: మండలంలోని పెండ్యాల గ్రామ సచివాలయ పరిధిలో రూ.17.51 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.6.29 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన సమాచార బోర్డులను వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీపీ తిరుమళ్ల భాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ కారింకి అన్నవరం ఆ సచివాలయం వద్ద ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను పల్లారావు ఎగురవేశారు. గ్రామంలోని సీనియర్ ఓటర్లను కలిసి రాష్ట్రానికి సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పార్టీ ప్రధాన నాయకుల ఇళ్ల వద్ద వైఎస్సార్ సీపీ జెండాలను ఎగురవేశారు. పార్టీ ముఖ్యనాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. మాజీ ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పులూరి రామకృష్ణ ఆంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, ఉప సర్పంచ్ బైర్రాజు సత్యరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం–2 సచివాలయం వద్ద సర్పంచ్ మెండే వెంకట్రావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు చేకూరిన సంక్షేమం, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎంపీటీసీ సభ్యుడు గాడి కృష్ణఫర్ ఎగుర వేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు, వైస్ ఎంపీపీలు నరహరశెట్టి సరోజ, చెట్టె నవీన్, వార్డ్ మెంబర్లు వి.కల్పనాదేవి, ఊబ మంగ, గుమ్మడి భాగ్యశ్రీ, చిన్నం సుమన్, కె.డేవిడ్‌రాజు, నూకపొయ్యి చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: నల్లజర్ల సచివాలయం–2 (అచ్చన్నపాలెం) వద్ద నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు కాకర్ల రాజారావు, పార్టీ గ్రామ నాయకుడు జాలపర్తి వెంకటరత్నం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తొలుత అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డును వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కఠారి రాజ్‌కుమార్, నాయకులు మద్దిపాటి ప్రసాద్, బంక అప్పారావు, ముప్పిడి వెంకటరత్నం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవరపల్లి: గౌరీపట్నం సచివాలయం–2 వద్ద వై ఏపీ నీడ్స్ జగనే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాయి అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన సమాచార బోర్డును సచివాలయం వద్ద ఎంపీపీ ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సొసైటీ అధ్యక్షుడు జి. అచ్యుతరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కుసులూరి వెంకట సతీష్, ఎంపీటీసీ సభ్యురాలు ఆరేపల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోవపరంలో వైఎస్సార్ సీపీ జండాను ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన సమాచార బోర్డును గ్రామ సచివాలయం వద్ద ఆయన వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ యండపల్లి శేఖర్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, పార్టీ మండల మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కే వల్లీ, కాకులపాటి శ్రీను, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి పాల్గొన్నారు.

కొవ్వూరు: మండలంలోని పెనకనమెట్టలో ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు సారథ్యంలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం సమీప కూడలి వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆయన ఎగుర వేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన సమాచార బోర్డును సచివాలయం వద్ద ఆయన ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి పి.ప్రసాద్, వీఆర్వో షేక్ మస్తాన్ వలీ, సచివాలయ కన్వీనర్ ఇంటి రామకృష్ణ, తోరం శ్రీనివాస్, కోటి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి అక్కభట్ల రాధాకృష్ణ పాల్గొన్నారు



నిడదవోలు వీక్లీ మార్కెట్ సచివాలయం వద్ద మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



నల్లజర్ల-2 సచివాలయం వద్ద డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ తదితరులు



కొవ్వూరు మండలం పెనకనమెట్ట సమావేశంలో మాట్లాడుతున్న బండి పట్టాభి రామారావు



గౌరీపట్నం సచివాలయం వద్ద డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు

ఇంటింటికీ సంక్షేమం జగన్‌కే సాధ్యం

- మల్లవరంలో హోం మంత్రి తానేటి వనిత, సమిశ్రగూడెంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గడప గడపకూ..



మల్లవరంలో ఓ కుటుంబానికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి తానేటి వనిత



సమిశ్రగూడెంలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

చాగల్లు: ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఒక్క జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామంలో గురువారం ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి మంత్రి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లారు. గత నాలుగున్నరేళ్లుగా తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉన్నా, అర్హులై ఉండి కూడా ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆమె అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవడానికి ఏ ఇంటికి వెళ్లినా ప్రజల్లో సంతోషమే కనబడుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గండ్రోతు సురేంద్రకుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, మల్లవరం మాజీ సర్పంచ్ లకంసాని సూర్యప్రకాశరావు, పార్టీ మండల శాఖ గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు లకంసాని రామకృష్ణ, వర్ధినేడి చినబాబు, గేదా శ్యామ్, వరిగేడి సుధాకర్ అధికారులు పాల్గొన్నారు.

మంచి చేస్తున్నందునే ధైర్యంగా ప్రజల్లోకి..

నిడదవోలు రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి, మేలు చేస్తున్నందుకే ప్రజల్లోకి ధైర్యంగా వెళ్తున్నామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. సమిశ్రగూడెం సచివాలయం–1 పరిధిలో సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీ రమేష్ ఆధ్వర్యంలో ఆరో రోజు గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు చెర్వు గట్టు, నందిబొమ్మ ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిశ్రగూడెంలో గత 25 ఏళ్లుగా జరగని అభివృద్ధి ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝాన్సీరాణి, ఉప సర్పంచ్ గజ్జరపు నవరజిని, వైఎస్సార్ సీపీ నాయకులు దేశాబత్తుల నాగు, వడల అంబేడ్కర్, నజీరుద్దీన్‌ఖాన్, సిర్రా శ్రీను, ఇర్ఫాన్, కార్యదర్శి ప్రకాశరావు పాల్గొన్నారు.

ఒక్కొక్కరినీ పలకరిస్తూ..సమస్యలు వింటూ..

- నల్లజర్లలో ఎమ్మెల్యే తలారి పల్లె నిద్ర
- పార్టీ శ్రేణులతో కలసి గ్రామంలో పాదయాత్ర



నల్లజర్లలో కార్యకర్తలతో కలసి పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు బుధవారం రాత్రి నల్లజర్ల సచివాలయం వద్ద ఆరు బయట పల్లె నిద్ర చేశారు. అంతకు ముందు గ్రామంలోని అన్ని వర్గాల వారితో కలసి సహపంక్తి భోజనం చేశారు. గురువారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే నిద్ర లేచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి గ్రామం అంతా పాదయాత్ర చేశారు. ఎదురుపడిన వారందరినీ ఆప్యాయంగా పలకరించారు. వారు చెప్పిన సమస్యలను ఓపికగా విన్నారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పాదయాత్ర సాగింది. గ్రామంలోని పలు కూడళ్లలోని ప్రజలను పిలిచి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నల్లజర్ల సచివాలయం నుంచి కోనేరు వరకూ ఆర్ అండ్ బీ రోడ్డు ఇబ్బందికరంగా ఉందని అక్కడి వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ రోడ్డు వేయడానికి ఆర్ అండ్ బీ శాఖకు ఇబ్బందులు ఉన్నాయి. దాంతో ఈ రోడ్డును జెడ్పీకి కన్వర్షన్ చేసి రూ.1.20 కోట్ల వ్యయంతో ఆధునీకరించే విషయమై ఎమ్మెల్యే వెంకట్రావు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడారు. నెల వ్యవధిలో ఈ పని పూర్తయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్హులందరికీ వారం రోజుల్లో ఇళ్ల పట్టాలు అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. తమకు అంత్యోదయ బియ్యం కార్డులు అందించాలని వృద్ధ ముస్లిం మహిళలు కోరారు. వారికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలని తహసీలాదర్‌ను ఆదేశించారు. పాదయాత్రలో ఎమ్మెల్యే వెంట సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, సర్పంచ్ పల్లి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు మేణ్ని వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆరుగొల్లు మణి, మద్దిపాటి ప్రసాద్, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, నీరుకొండ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జయంతి వేడుకల్లో దుప్పట్ల పంపిణీ



వేలివెన్నులో బాబా చిత్ర పటాన్ని, పాదుకల్ని పల్లకీలో ఊరేగిస్తున్న సత్యసాయి భక్తులు

ఉండ్రాజవరం: సత్యసాయి బాబా శత జయంతి నాటికి లక్ష గృహాల్లో సత్యసాయి నామ సంకీర్తన, మహా యజ్ఞాన్ని పూర్తి చేయాలని సత్యసాయి జిల్లా ఆధ్యాత్మిక విభాగం సమన్వయకర్త ఎన్‌వీ సాయిరాం అన్నారు. సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కంతమణి సీతారత్నం ఆధ్వర్యంలో వేలివెన్ను గ్రామంలో నిర్వహించిన సత్యసాయి 98వ జయంతి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బాబా చిత్ర పటాన్ని, పాదుకలను పల్లకీలో ఉంచి గ్రామంలో ఊరేగించారు. అనంతరం నామ సంకీర్తన, మహాన్న దానం చేశారు. అలాగే 90 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జిల్లా సేవా సమన్వయకర్త ఎన్.రోహిణీకుమార్, విద్యా విభాగం సమన్వయకర్త ఎల్. శ్రీనివాసరాజు, జోనల్ కన్వీనర్లు చింతల త్రిమూర్తులు, సబ్ జోన్ కన్వీనర్లు ప్రకాశరావు, వీర్రాజు, గంటా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సారాతో ఇద్దరి అరెస్టు

నల్లజర్ల/ దేవరపల్లి: దేవరపల్లి మండలం బందపురం, నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామాల్లో ఎస్ఈబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించి సారా విక్రయిస్తున్న ఇరువురిని అరెస్ట్ చేశారు. బందపురంలో కారింకి కాశీరాము అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే తెలికిచర్ల గ్రామంలో బుడ్డిగిన రమేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ దేవరపల్లి సీఐ దిమ్మెల సుధ తెలిపారు. ఇరువురు నిందితులనూ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు ఆమె చెప్పారు.

సాగుదారులకు సంపూర్ణ హక్కులు

- ఆ హక్కు కల్పించింది సీఎం జగనే
- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- మండలంలో 1,238 మందికి హక్కు పత్రాల జారీ



ద్వారకాతిరుమలలో లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: అసైన్డ్ భూములపై సాగుదారులకు సంపూర్ణ హక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. అసైన్‌మెంట్, డి నమూనా, చుక్కల భూముల సాగుదారులకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే తలారి సంపూర్ణ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ మండలంలో 1,888 ఎకరాలకు గాను, 1,238 మంది రైతులకు హక్కు పత్రాలను మంజూరు చేశామన్నారు. తొలి విడతగా పలువురికి ఈ పత్రాలు అందించామని చెప్పారు. మిగిలిన వారికి రెండో విడతలో అందిస్తామని తెలిపారు. అనంతరం భూ హక్కుదారుల ఎంపిక, వారికి లబ్ధి చేకూర్చే విషయంలో కీలక పాత్ర వహించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావును తహసీల్దార్ పి.సతీష్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సర్పంచ్ కుంటం స్వర్ణలత పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో వేగంగా పనులు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ముక్కామలలో పలు ప్రభుత్వ భవనాలకు ప్రారంభోత్సవం
- 57.20 ఎకరాలపై 218 రైతులకు సాగు హక్కు పట్టాల జారీ



ముక్కామలలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో జాప్యం లేకుండా ప్రజల పనులు జరుగుతున్నాయని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని ముక్కామల పంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.21.80 లక్షలతో నిర్మించిన ముక్కామల–2 రైతు భరోసా కేంద్రం భవనాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రారంభించారు. అలాగే రూ.23.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాన్ని, రూ.23.80 లక్షలతో నిర్మించిన ముక్కామల–1 హెల్త్ క్లినిక్ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ పంచాయతీ పరిధిలో గోదావరి లంక భూములు 57.20 ఎకరాలపై గ్రామంలోని 218 మంది రైతులకు సి క్లాస్ సాగు హక్కు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు మాట్లాడారు. ముక్కామల పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకూ రూ.20.40 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. అలాగే గత నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో ఈ పంచాయతీ పరిధిలోని అర్హులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.40.57 కోట్ల మేర లబ్ధి చేకూర్చామన్నారు. ముక్కామలలో రూ.17.80 కోట్ల వ్యయంతో పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలను నిర్మించామని తెలిపారు. తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉండడమే గాకుండా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందన్నారు. త్వరలో ఎన్నికలు వస్తున్నందున మేలు చేసే ప్రభుత్వం ఏదో గుర్తించి ప్రజలు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుతో పాటు టీడీపీ నాయకులు మాఫియాగా తయారై మట్టి, ఇసుక అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అవినీతికి కొమ్ము కాశారన్నారు. పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేని పార్టీ తెలుగుదేశం అని ఆయన మండి పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్, ఏవో మేరీ కిరణ్, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షుడు రేలంగి ఏసు, ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేండ్ర శ్రీనివాస్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొట్టి రాంబాబు, పార్టీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు బీరా రాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీపై పర్యవేక్షణ అవసరం

- కొవ్వూరు ఎంపీపీ కాకర్ల నారాయుడు
- మండల స్థాయి ప్రజా పంపిణీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కొవ్వూరు ఎంపీపీ కాకర్ల నారాయుడు

కొవ్వూరు: సబ్సిడీపై ప్రభుత్వం పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసరాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మరింత పారదర్శకంగా అందించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు మరింత దృష్టి సారించాలని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ (నారాయుడు) సూచించారు. మండల ప్రజా పంపిణీ వ్యవస్థపై విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశానికి తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ అధ్యక్షత వహించారు. ఎంపీపీ నారాయుడు మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తుల పేర్లను రేషన్ కార్డుల నుంచి తొలగిస్తున్నారని, అలాగే కొత్త వారి పేర్ల చేర్పులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ, వసతిగృహాల విద్యార్థులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తే బాగుంటుందని సూచించారు. మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి నెలా 15వ తేదీ లోగా ఇవ్వాల్సిన రేషన్ సరుకులను 17న కూడా సరఫరా చేస్తున్నారన్నారు. 35 శాతం కార్డుదారులకు మాత్రమే కందిపప్పు సరఫరా అవుతుందని చెబుతున్నారని, దీనిని నూరు శాతం కార్డుదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ధర్మవరం ఎంపీటీసీ సభ్యురాలు జొన్నకూటి రోహిణీకోమలి మాట్లాడుతూ రేషన్ సరుకులు పోర్టబిలిటీని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రతి మూడు నెలలకూ ఒకసారి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కచ్చితంగా నిర్వహించాలని సభ్యులు సూచించారు. ఆటో ఆపరేటర్లే రేషన్ బియ్యాన్ని స్వయంగా కొనుగోలు చేస్తున్నారని దీని నియంత్రణకు చర్యలు తీసుకోవాలి కోరారు. ఎంపీడీవో కె.సుశీల, ఏఎస్‌డబ్ల్యూఓ మేరీమాత, సీఎస్ డీటీ జి.బాపిరాజు, ఎంపీటీసీ సభ్యుడు వాడవెల్లి సూరిబాబు, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మానేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.